నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
# తెలంగాణ జిల్లాలు
ఆదివారం 5, ఏప్రిల్ 2026 | పేజీలు:4

అపోలో ఆసుపత్రిలో గుండె బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ



2

# రాయపర్తి భూమిని రాయపర్తికే కేటాయించాలి





- ఎఫ్‌సిఐ గోదాం ప్రహరీ గోడ నిర్మాణంపై స్థానిక నేతల ఆగ్రహం
- భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?
- ఎఫ్‌సిఐ గోదాం సరిహద్దు వివాదం
- 4 ఎకరాల భూమిని వదిలేస్తున్న కాంట్రాక్టర్!

**రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /మచ్చ శ్రావణ్)-ఏప్రిల్ 04:**

రాయపర్తి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 52లో ఎఫ్‌సిఐ గోదాముల నిర్మాణానికి కేటాయించిన 20 ఎకరాల భూమి సరిహద్దు వివాదం ముదురుతోంది. ఈ భూమి రాయపర్తి మరియు వర్ధన్నపేట మండలాల సరిహద్దులో ఉండటాన్ని ఆసరాగా చేసుకొని, కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా దారిని సృష్టించి భూమిని ఆక్రమించుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గోదాముల ప్రహరీ గోడ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ భూమిని చదును చేస్తున్న సమయంలో, ఆక్రమణదారులు మిగతా 2లో..

# బాధ్యతలు తీసుకున్న వారు సమర్థవంతంగా పనిచేయాలి

- త్వరలో పట్టణ, మండలాల కమిటీల అధ్యక్షులు కార్యవర్గాన్ని ప్రకటిస్తాం
- జిల్లా కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన సమీక్షలో డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):**

కాంగ్రెస్ పార్టీలో గతంలో పనిచేసిన జిల్లా కార్యవర్గానికి, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గా నికి మార్పు ఉండాలని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేయాలని డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. పార్టీలో ఏ పని చేసినా నిబద్ధతగా బాధ్యతా యుతంగా నడుచుకొని ఏకాగ్రతతో పనిచేయాల న్నారు. క్షేత్రస్థాయిలో సంస్థాగత బలోపేతానికి పెద్దపీట వేసేందుకు ప్రక్షాళన చేయాల్సిన అవశ్య కత ఉందన్న ఆలోచనతో అధిష్టానం భావిస్తుంద న్నారు. గత నెలలో జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమిస్తూ ప్రకటించిన మిగతా 2లో..

# రాయపర్తి భూమిని రాయపర్తికే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులను అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఆదేశాలతో మండల సర్వేయర్లు ఉమ్మడి సర్వే నిర్వహించి సరిహద్దులను ఖరారు చేశారు. అయితే, సర్వేలో తేలిన సరిహద్దులను కాదని, కాంట్రాక్టర్ సుమారు 40 ఫీట్ల మేర (దాదాపు 4 ఎకరాల భూమిని) వదిలేసి ప్రహరీ గోడను నిర్మిస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది గతంలో స్థానిక సర్పంచ్ మరియు పలు పార్టీల నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించి, రాయపర్తి సరిహద్దు నుండే గోడ నిర్మించాలని ఏఈ (AE) దృష్టికి తీసుకెళ్లారు. అప్పట్లో నక్ష ప్రకారమే నిర్మిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, ఇప్పుడు మళ్లీ భూమిని వదిలేసి మొండిగా గోడ నిర్మిస్తుండటంపై నాయకులు మండిపడుతున్నారు రాయపర్తి మండలానికి చెందిన భూమిని ఇంచు కూడా వదిలే ప్రసక్తి లేదని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు గోడ నిర్మాణాన్ని అడ్డుకుని అధికారులకు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన సుధాకర్, రావుల అనిల్ కుమార్, ఎనగందుల శ్రావణ్, ఐత సంపత్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ.. రాయపర్తి భూమిని రాయపర్తికే కేటాయించి, సరైన సరిహద్దుల ప్రకారం గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# బాధ్యతలు తీసుకున్న వారు సమర్థవంతంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విషయం తెలిసిందినని చెప్పారు. అందులో భాగంగానే జిల్లాలో పలు మండలాలకు సంబంధించి ఇన్చార్జీలను నియమించడం జరిగిందని వారు క్షేత్రస్థాయిలో చేస్తున్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మండల కమిటీలు, పట్టణ కమిటీలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అలాగే త్వరలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ నియమిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాసర అభివృద్ధికి రూ.225 కోట్లు

- ఆలయ అభివృద్ధి పనుల కోసం మంజూరు
- రేపు సీఎం చేతుల మీదుగా భూమిపూజ
- రాష్ట్రంలోని ఆలయాల పరిసరాల్లో..ఇకపై తిరుమల తరహా నిబంధనలు
- రాజకీయ పార్టీల సభలు, ప్రదర్శనలు, జెండాలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట
- ఎంతటి వీఐపీలైనా ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు నో ఎంట్రీ: సీఎం రేవంత్‌రెడ్డి
- ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 4:

బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.225 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉత్తర్వు లు జారీ చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించనున్నారు. పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న బాసర అమ్మవారి క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. నిత్యం అక్షరాభ్యాసాలతో ఈ క్షేత్రం విరాజిల్లుతుంది. వసంత పంచమి, తదితర పవిత్ర రోజుల్లో ఇంకా ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా దర్శనానికి తరలివస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్క రాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా. అయితే ప్రస్తుతమున్న దేవాలయ ప్రాంగణం ఇరుకుగా ఉండటమే కాకుండా క్యూ కాంప్లెక్స్ సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సీఎం రేవంత్‌రెడ్డి శృంగేరి పీఠాధిపతుల ఆశీర్వాదం, అనుమతి తీసుకుని ఆలయ పునరుద్ధరణ పనులకు రూ.225 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిని పరిశీలించిన సీఎం.. పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలన్నారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలని అన్నారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణం బయటే నిలిచిపోవాలని, ప్రాంగణంలోకి కేవలం విద్యుత్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి మునిసిపల్ పీఠాలు బీఆర్‌ఎస్‌వే

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 4:



ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. రం గారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలి టీని బీఆర్‌ఎస్ పార్టీ దక్కించుకుంది. ఛైర్మన్ గా టేకుల సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఎన్నికయ్యారు. ముందుగా ఛైర్‌ప ర్సన్ ఎన్నిక వేళ అధికారులు బీజేపీ అభ్యర్థి మౌనిక పేరు ప్రతిపాదించారు. మౌనికకు మ ద్దతుగా ఎనిమిది మంది కౌన్సిలర్లు చేతులెత్తా రు. ఎన్నిక తీరుపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా బీజే పీ అభ్యర్థి పేరు ఎలా ప్రతిపాదిస్తారంటూ ఆందోళన చేశారు. అధికారులతో వెడ్మ బొజ్జు వాగ్వాదానికి దిగారు. ఛైర్మన్ ఎన్నికను రేపటి కి వాయిదా వేశారు. ఎప్పుడు నిర్వహించాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. సమావేశం నుం చి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బయటకు వెళ్లిపో యారు. మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు ఆందోళన చేశారు. వెడ్మ బొజ్జుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ అభ్యర్థికి మెజారిటీ ఉన్నా ఛైర్మన్‌గా ప్రకటించలేదని బీజేపీ, బీఆర్‌ఎస్ నేతలు ఆందోళన చేశారు.

## క్యాతన్‌పల్లి మునిసిపల్ పీఠం బీఆర్‌ఎస్‌దే

క్యాతన్‌పల్లి మునిసిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ ఎట్టకేలకు ముగి సింది. అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంప ల్లి సబ్‌కలెక్టర్ మనోజ్‌ల పర్యవేణలో శనివా రం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో చేప ట్టారు. దీంతో దాదాపు రెండునెలలుగా ముని సిపాలిటీలో నెలకొన్న ఉద్రిక్తతకు తెరపడిం ది. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 11న మునిసిపా లిటీల ఎన్నికలు మిగతా 2లో..

జరగగా, 13వ తేదీన ఫలితాలు వెలువడ్డాయి. అన్ని మునిసిపాలిటీలకు 16న చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు నిర్వహించగా, క్యాతన్‌పల్లిలో మాత్రం అనూహ్యంగా వాయిదా పడ్డాయి. ఆ రోజు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య నెలకొన్న వివాదం కారణంగా బీఆర్‌ఎస్ సభ్యులు సమయానికి కార్యాలయానికి రాలేదన్న కారణంతో అధికారులు మరుసటి రోజుకు వాయిదా వేశారు. ఫిబ్రవరి 17వ తేదీన రెండు పార్టీలకు చెందిన కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరైనప్పటికీ పీఠం కైవసం చేసుకోవడం కోసం ఇరు పార్టీలు పట్టుదలకు పోవడంతో కార్యాలయం లోపల నెలకొన్న ఉద్రిక్తతల నడుమ ఎన్నికలు నిర్వహించలేమని పేర్కొంటూ మళ్లీ వాయిదా వేశారు. ఎన్నికల్లో తమకు పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటు న్నారని పేర్కొంటూ బీఆర్‌ఎస్, సీపీఐ కూటమి సభ్యులు హై కోర్టును ఆశ్రయించారు. దీంతో మూడు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించడంతో దాదాపు రెండు నెలల అనంతరం ఎట్టకేలకు మార్గం సుగమం అయింది. క్యాతన్‌పల్లి మునిసిపాలిటీలో అనేక మలుపుల మధ్య ఎట్టకేలకు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. చైర్మపర్సన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఎన్నికలు ముగిసినప్పటి నుంచి బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు విశ్వ ప్రయత్నాలు చేశాయి. మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డులు ఉండగా బీఆర్‌ఎస్‌కు 10 సీట్లు, మిత్రపక్షమైన సీపీఐకి నాలుగు స్థానాలు లభించాయి. అలాగే కాంగ్రెస్‌కు ఏడు సీట్లు రాగా, స్వతంత్రుల్లో ఒకరు ఆ పార్టీకి మద్దతు తెలపడంతో అధికార పార్టీ సభ్యుల సంఖ్య ఎనిమిదికి చేరింది. బీఆర్‌ఎస్, సీపీఐ కూటమికి మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన మెజారిటీ ఉన్నప్పటికీ చైర్‌పర్సన్ పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో మంత్రి గడ్డం వివేకానంద పావులు కదిపారు. ఒక దశలో సీపీఐ నుంచి గెలుపొందిన నలుగురు సభ్యులను తమవైపు తిప్పుకోవడం కోసం విశ్వప్రయత్నాలు చేశారు. పరిస్థితిని అంచనా వేసిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఫలితాలు వెలువడిన రోజే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కూటమి సభ్యులను క్యాంపు కోసం ఖమ్మం జిల్లాకు తరలించారు. తిరిగి చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని ఫిబ్రవరి 16న తన కూటమి సభ్యులను క్యాంపు నుంచి నేరుగా మునిసిపల్ కార్యాలయానికి తరలించారు. కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తయినప్పటికీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది.

## ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

మరోవైపు ఖానాపూర్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో ఛైర్మన్ ఎన్నిక గందరగోళం మధ్య వాయిదా పడింది.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 4



కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని వెలికట్ట గ్రామ సర్పంచ్ బంధు శ్రీనివాస్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వెలికట్ట పల్లె దవాఖానాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పల్లె దవాఖానాలో మొబైల్ హ్యాండిల్ ఎక్స్ రే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ మిషన్ ద్వారా 32 మందికి పరీక్షలు నిర్వహించారు. సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డితో కలిసి సర్పంచ్ మాట్లాడారు.

కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు.

లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చన్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫరా ఫాతిమా, ఆరోగ్య సిబ్బంది జిలుకర రమేష్, జ్యోతి, సందీప్, జితేందర్, హేమంత్ నాయక్, స్థానికులు మహబూబ్, మాధవి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# రాగి వేణు సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

## -రాగి వేణు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శివసేనారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రమాదవశాత్తు ఇటీవల ఆకస్మిక మృతి చెందిన రాగి వేణు సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ గుర్తుండిపోతాయని డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. శనివారం ఒకటవ వార్డులో గల రాయిగడ్డలో దివంగత రాగి వేణు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేణు సతీమణి లక్ష్మి, కుమారులు చంద్రశేఖర్, అక్షయ్ కుమార్ లను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాగి వేణు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం బాగా పనిచేసేవారని, చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి వేణు లేని లోటు తీర్చలేనిదని ఆయన వారసత్వంగా కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీలో మంచి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, గోపాల్పేట రమేష్, షేక్ షావలి, గోకం భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 04:

కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన మాడెం పర్వతాలు మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ జల్లెల పద్మ కృష్ణయ్య యాదవ్ పరామర్శించారు. BRS పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు లోకేష్ ,పర్వతాలు, మునియా, ఎముకంటి వెంకటయ్య, పరమేష్, శేఖర్, వెంకటయ్య, మరియు వావిళ్ళ శీను ఆడెపు అశోక్ , ఉడుతల భీమయ్య, బైరాపురం తిరుపతయ్య , కృష్ణయ్య నావనూలు, కోట్ల బాలకృష్ణ, వసంత సైదులు, వసంత మహేష్, గుండయ్య యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం



## గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రశంసలు,

## ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి,

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 04:

గ్రామ ప్రజల సురక్షిత భద్రతకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలంలోని తాండ్రా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, తన సొంత నిధులు 12 లక్షల, 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను, గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......., సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగా ఉంటాయన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని అన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షితంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామ సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, ఇ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, సాయి రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 5ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తినిపించాలి

## కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్...

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 04:



5ఏండ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశావర్కర్, లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చేవెళ్ల ఏసిపి కిషన్‌కు అభిమానుల బర్త్ డే విషెస్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



చేవెళ్ల ఏసిపి కిషన్ జన్మదినాన్ని శనివారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన కిషన్ బంటు సుదీర్ఘ కాలంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎస్సై మొదలుకొని సీఐ, డీఎస్పీ గా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఒక దశలో దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారనే ఊహాగానాలు కూడా అప్పట్లో వినిపించాయి. వాలంటరీ రిటైర్మెంట్ కు కూడా ఆయన ప్రయత్నించినట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో వాలంటరీ రిటైర్మెంట్ కు అవకాశం కల్పించకపోవడంతో సర్వీసులో కొనసాగుతున్నారు. బదిలీలో భాగంగా ప్రస్తుతం చేవెళ్ల ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు పెద్దమందడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, వెల్టూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అశోక్, మణిగిల్ల కాంటెస్టెడ్ సర్పంచ్ శివ యాదవ్, అమ్మపల్లికి చెందిన బాలు అందరూ ఆయన దగ్గరికి వెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా కిషన్ పోలీసు శాఖలో కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల్లో కూడా మానవతా విలువలతో కూడిన విధులు నిర్వహిస్తూ ప్రజలకు నచ్చిన పోలీసు అధికారిగా సేవలు అందిస్తుండడంతో ఆయనకు కొత్తకోట పెద్దమందడి దేవరకద్ర వంటి మండలాలలో అధిక శాతం అభిమానులు ఉండడం గమనార్హం.

# అపోలో ఆసుపత్రిలో గుండె బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



పెద్దమందడి మండలం ముందరి తండాకు చెందిన వెంకటేష్ అనే యువకుడు గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి విచారించారు. స్టంట్ వేయడంతో గుండెకు ఎలాంటి సమస్య ఉండదని వైద్యులు చెప్పారని వారు తెలిపారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా డిశ్చార్జ్ చేయాలని వైద్యులకు సూచించారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు.

# బాసరకు రూ.225 కోట్లు

**ఆలయ అభివృద్ధి పనుల కోసం మంజూరు**

**రేపు సీఎం చేతుల మీదుగా భూమిపూజ**

**రాష్ట్రంలోని ఆలయాల పరిసరాల్లో..ఇకపై తిరుమల తరహా నిబంధనలు**

**రాజకీయ పార్టీల సభలు, ప్రదర్శనలు, జెండాలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట**

**ఎంతటి వీఐపీలైనా ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు నో ఎంట్రీ: సీఎం రేవంత్‌రెడ్డి**

**ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష**

హైదరాబాద్, ఏప్రిల్ 4 నేటి ఫోకస్ న్యూస్::

బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ. 225 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించనున్నారు. పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న బాసర అమ్మవారి క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. నిత్యం అక్షరాభ్యాసాలతో ఈ క్షేత్రం విరాజిల్లుతుంది. వసంత పంచమి, తదితర పవిత్ర రోజుల్లో ఇంకా ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా



పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా దర్శనానికి తరలివస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా. అయితే ప్రస్తుతమున్న దేవాలయ ప్రాంగణం ఇరుకుగా ఉండటమే కాకుండా క్యూ కాంప్లెక్స్ సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సీఎం రేవంత్‌రెడ్డి శృంగేరి పీఠాధిపతుల ఆశీర్వాదం, అనుమతి తీసుకుని ఆలయ పునరుద్ధరణ పనులకు రూ. 225 కోట్లు మంజూరు చేశారు.

**ఆలయాల ప్రాంగణాల్లో ఆధ్యాత్మికతకు పెద్దపీట..**

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిని పరిశీలించిన సీఎం.. పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.

భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలన్నారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలని అన్నారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణం బయటే నిలిచిపోవాలని, ప్రాంగణంలోకి కేవలం విద్యుత్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు.

వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉందాం








## గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుద్దాం డాక్టర్- గోంగూర వెంకటేశ్వర్లు

బోనకల్, నేటి ఫోకస్ న్యూస్::

గ్రామాలన్నీ సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా ఉండాలని కాంక్షిస్తూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శ్రీరక్ష హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న శ్రీరక్ష ఆరోగ్య యాత్రలో భాగంగా శనివారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ప్లకార్డుల ప్రదర్శనతో ఆరోగ్య యాత్ర చేశారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రో, లివర్,క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలల నుంచి ఆరు నెలల మధ్యకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్నారు.. ప్లాస్టిక్ వాడకం, దాని దుష్పరిమాణామాలను వివరించారు. పర్యావరణానికి, రైతుల ఆరోగ్యానికి ముప్పుగా మారిన పరాక్వాట్ గడ్డి మందును నిషేధించడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఈ గడ్డి మందు నిషేధంపై పార్లమెంట్ లో గళమెత్తడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ యాత్ర చేస్తున్న డాక్టర్ జీవీ ని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించారు. ఆరోగ్య యాత్రకు సహకరించిన సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులకు, గ్రామ పెద్దలకు డాక్టర్ జీ వి శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సైదమ్మ, మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పారా కోటేశ్వరరావు, బండి పుల్లయ్య, గద్దల వెంకటేశ్వర్లు, శ్రీ రక్షా వైద్య సిబ్బంది అరుణ్ కుమార్, శ్రీకాంత్, కమలాకర్, కృపా,కిరణ్, గజ్జల శ్రీనివాస్ మణికాంత్, యశ్వంత్, నాగేశ్వరరావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.